# Dr.K.K.R GOWTHAM EDUCATIONAL INSTITUTIONS ::A.P
## X - TELUGU GRAMMAR

**1. ఈ క్రింది వాక్యాలు ఏకాండకు చెందినవో వ్రాయండి.**

1. విభీషణుడు శ్రీరాముడిని శరణాగతి పొందాడు.
2. భరతుడు శ్రీరాముడి పాదుకులకు పట్టాభిషేకంచేసాడు.
3. హనుమంతుడు అశోకవనములో సీతను దర్శించాడు.
4. శ్రీరామ సుగ్రీవుడు అగ్నిసాక్షిగా మిత్రులైనారు.
5. రామలక్ష్మణులు విశ్వామిత్రుని యాగాన్ని రక్షించారు.
6. హనుమంతుడు లంకలో ప్రవేశించి అశోకవనంలో సీతను దర్శించాడు.
7. విభీషణుడు రావణుని వీడి శ్రీరాముని శరణువేడాడు.
8. సుగ్రీవుడు వాలికి భయపడి ఋష్యమూక పర్వతం చేరుకున్నాడు.
9. శ్రీరాముడు తాటకిని సంహరించి విశ్వామిత్రుని యాగాన్ని రక్షించాడు.
10. మంధర యొక్క చెప్పుడు మాటలు విని కైక రెండువరాలను దశరథుని కోరింది.
11. శ్రీరాముడు రావణునిపై బ్రహ్మాస్త్రం ప్రయోగించాడు.
12. మైనాకుడు మానవరూపం ధరించి హనుమంతుని ముందు కన్పించాడు.
13. విశ్వామిత్రుడు రామలక్ష్మణులకు గంగావతరణ వృత్తాంతం చెప్పాడు.
14. మారీజుడు రాముణ్ణి కవ్వించవద్దని రావణునికి సూచించాడు.
15. వాలి సుగ్రీవుడిని రాజ్యభ్రష్టుడినిగా చేసి అతని భార్య రుమను అపహరించాడు.
16. రాముడు యుద్ధరంగంలో ప్రళయకాళ రుద్రుడిలా విజృంభించాడు.
17. హనుమంతుడు లంకలో ప్రవేశించి రావణుని అంతఃపురంలో సీత కోసం వెతికాడు.
18. వాల్మీకి మహర్షి ఆశ్రమానికి ఒకసారి బ్రహ్మ వచ్చాడు.
19. భరతుడు నంది గ్రామం సమీపించి రామపాదుకలను పట్టాభిషేకం చేసాడు.
20. రామలక్ష్మణులకు అరణ్యంలో జటాయువు కనిపించాడు.
21. రావణుడు పంచవటిలో ఉన్న సీతను అపహరించాలనుకున్నాడు.
22. విభీషణుడు రాముని శరణుకోరగా రాముడు అంగీకరించాడు.
23. లంకనంతా కాల్చాక హనుమంతుడు సముద్రములో తోకను చల్లార్చుకున్నాడు.
24. హనుమంతుడు సన్యాసిరూపంలో రామలక్ష్మణుల వద్దకు వచ్చాడు.
25. బ్రహ్మఆజ్ఞప్రకారం వాల్మీకి రామాయణ రచనకు పూనుకున్నాడు.
26. అంగరంగ వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం జరిగింది.
27. లక్ష్మణుడు శూర్పణక యొక్క ముక్కుచెవులు కోశాడు.
28. అగ్నిసాక్షిగా రామసుగ్రీవుల మైత్రి జరిగింది.
29. హనుమంతుడు బ్రహ్మాస్త్రమునకు బంధించబడినాడు.
30. విశ్వామిత్రుడు రామలక్ష్మణులకు బల, అతిబల, అనేమంత్రాలను బోధించాడు.
31. రాముడు వానరసైన్య సమేతంగా వారధిని దాటి లంకలో ప్రవేశించాడు.
32. రామలక్ష్మణులు సీతతోకూడి నారవస్త్రాలు ధరించి వనవాసానికి ప్రయాణమయ్యారు.
33. హనుమంతుడు అశోకవనంలో సీతను చూచి , రామకథను వినిపించాడు.

34. హనుమంతుడు రామలక్ష్మణులను తన భుజాలపై ఎక్కించుకొని సుగ్రీవుని వద్దకు వెళ్ళాడు.
35. దశరథుడు ఋష్యశృంగ మహర్షి ఆధ్వర్యంలో పుత్రకామేష్టిని నిర్వహించాడు.
36. భరతుడు గుహుడితో కలసి భరద్వాజాశ్రమం చేరి విందు స్వీకరించాడు.
37. వాలి, సుగ్రీవులు మాయవి వెంట పడ్డారు.
38. రామలక్ష్మణులు మహర్షితో కలిసి మలద, కరూశ అనే గ్రామాలు చేరుకున్నారు.
39. హనుమంతుడు రామనామాంకితమైన ఉంగరాన్ని సీతకిచ్చాడు.
40. అగస్త్యుడు రామునికి ఆదిత్యహృదయాన్ని బోధించాడు.
41. వాలి, సుగ్రీవుల మధ్య యుద్ధం భీకరంగా సాగింది.
42. త్రిజట తన స్వప్న వృత్తాంతాన్ని సీతకు చెప్పింది.
43. విశ్వామిత్రుడు రామలక్ష్మణులతో కలిసి మిథిలా నగరంలో ప్రవేశించాడు.
44. కైకేయి కోరిన రెండు వరాలు విని దశరథుడు కృంగిపోయాడు.
45. ఇంద్రుడు మాతలితో పాటు తన దివ్యరథాన్ని రాముని కోసం పంపించాడు.
46. లక్ష్మణుడు రాముని ఆదేశంతో చిత్రకోటంలో ఒక కుటీరం నిర్మించాడు.
47. రామలక్ష్మణులు రావణుడి గురించి కబంధుడుని అడిగారు.
48. శ్రీరాముడు విషసర్పముతో సమానమైన బాణంతో వాలిని కొట్టాడు.
49. విశ్వామిత్రుని ఆజ్ఞపై జనకుడు శివధనస్సును తెప్పించాడు.
50. శ్రీరాముడు వానరుల సహాయంతో సేతు నిర్మాణానికి శ్రీకారం చుట్టాడు.

# KEY

1. యుద్ధకాండ
2. అయోధ్యకాండ
3. సుందరకాండ
4. కిష్కింధకాండ
5. బాలకాండ
6. సుందరకాండ
7. యుద్ధకాండ
8. కిష్కింధకాండ
9. బాలకాండ
10. అయోధ్యకాండ
11. యుద్ధకాండ
12. సుందరకాండ
13. బాలకాండ
14. అరణ్యకాండ
15. కిష్కింధకాండ
16. యుద్ధకాండ
17. సుందరకాండ
18. బాలకాండ
19. అయోధ్యకాండ
20. అరణ్యకాండ
21. అరణ్యకాండ
22. యుద్ధకాండ
23. సుందరకాండ
24. కిష్కింధకాండ
25. బాలకాండ

1. యుద్ధకాండ
2. అయోధ్యకాండ
3. కిష్కింధకాండ
4. సుందరకాండ
5. బాలకాండ
6. యుద్ధకాండ
7. అయోధ్యకాండ
8. సుందరకాండ
9. కిష్కింధకాండ
10. బాలకాండ
11. సుందరకాండ
12. యుద్ధకాండ
13. కిష్కింధకాండ
14. బాలకాండ
15. అరణ్యకాండ
16. అయోధ్యకాండ
17. కిష్కింధకాండ
18. బాలకాండ
19. సుందరకాండ
20. యుద్ధకాండ
21. బాలకాండ
22. యుద్ధకాండ
23. కిష్కింధకాండ
24. అరణ్యకాండ
25. కిష్కింధకాండ